# చరణ్ ఆన్ బీస్ట్ మోడ్!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్.. గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ పూర్తి చేసేశారు. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా.. ఈ మూవీ రిలీజ్‌కు ముందే చరణ్ తన నెక్స్ట్ మూవీని మొదలుపెట్టేందుకు సిద్ధం అవుతున్నాడు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ మూవీలో చరణ్ నటించనున్నాడు. రామ్‌చరణ్ కెరీర్‌లో 16వ మూవీగా ఈ చిత్రం రూపుదిద్దుకోనుంది. RC 16 వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. రూరల్ బ్యాక్ డ్రాప్ లో మల్లయుద్ధం కథతో ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇక ఈ మూవీలో రామ్‌చరణ్ సరికొత్తగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. అందుకోసం చరణ్ తన బాడీని బిల్డ్ చేసుకునే పనిలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో సోషల్ మీడియాలో రామ్‌చరణ్ తన లుక్‌కు సంబంధించిన ఓ ఫోటోను పోస్ట్ చేశాడు. బీస్ట్ మోడ్ ఆన్ అంటూ ఓ ఫోటోను అభిమానులతో పంచుకున్నాడు. ఈ పిక్‌లో చరణ్ తన ముఖం కనిపించకుండా వెనుకవైపుగా ఉన్న ఫోటోను పంచుకున్నాడు. ప్రస్తుతం ఈ పిక్ వైరల్‌గా మారింది.






# అతనితో సెట్ కాదని వదిలేశా..

'సీతారామం' సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్‌గా మారింది మృణాల్ ఠాకుర్. హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన సీతారామం సినిమాతో మృణాల్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. తొలి సినిమాతోనే తన అందం అభినయంతో ఆకట్టుకుంది. సీతామహాలక్ష్మి పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించింది. తొలి సినిమాతోనే మంచి విజయం సాధించింది. ఆతర్వాత తెలుగులో ఈ అమ్మడి క్రేజ్ పెరిగిపోయింది. తెలుగులో తక్కువ సమయంలోనే విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత నేచురల్ స్టార్ నానితో కలిసి 'హాయ్ నాన్న' అనే సినిమా చేసింది. ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. తర్వాత ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఫ్యామిలి స్టార్ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కానీ మృణాల్ నటనకు మాత్రం మంచి పేరు వచ్చింది. తెలుగుతో పాటు, బాలీవుడ్ సినిమాల్లో కూడా వరుస ఆఫర్లు కొట్టేస్తోంది. తెలుగులో కన్నా బాలీవుడ్‌లో సెటిల్ కావాలని చూస్తున్నట్టు అనిపిస్తోంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మృణాల్ ఠాకుర్ ఎప్పటికప్పుడు సినిమా విశేషాలతో పాటు, వ్యక్తిగత విషయాలను కూడా తన వ్యక్తిగత అకౌంట్‌లో పోస్ట్ చేస్తుంటారు. మృణాల్ ఠాకూర్ తాజాగా తన బ్రేకప్ స్టోరీ గురించి చెప్పుకొచ్చింది. తనకు ఏడు నెలల క్రితమే బ్రేకప్ జరిగిందని, అయినా పెద్దగా బాధపడట్లేదని చెప్పుకొచ్చింది. ఓ పాడ్ కాస్ట్‌లో తన లవ్ స్టోరీ, బ్రేకప్ విషయాలు చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. మనకు సూట్ అయ్యే వ్యక్తి మన జీవితంలోకి వచ్చే వరకు.. వచ్చి, వెళ్లిపోయే వాళ్లు వెళ్తూనే ఉంటారని హాట్ కామెంట్స్ చేసింది. 'మీకు ఎవరు సెట్ అవుతారో మీకే తెలుస్తుంది. ఇక నా లైఫ్ లో గతంలో ఓ వ్యక్తితో డేటింగ్ చేశా. సినీ నటితో అతడికి రిలేషన్ ఎందుకో నచ్చలేదు. పద్ధతి గల కుటుంబం నుంచి వచ్చానని చెప్పాడు. దాంతో ఇద్దరం బ్రేకప్ చెప్పుకున్నాం. అంతెందుకు ఏడు నెలల క్రితం కూడా ఒకరితో నాకు బ్రేకప్ అయ్యింది. ఇక నేను చేసుకోబోయేవాడు అందంగా లేకపోయినా పర్వాలేదు, మంచి గుణముండాలి. ఇప్పటి వరకు నా

# దేవర ప్రీ రిలీజ్‌కు మహేశ్ బాబు

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ డైరెక్షన్‌లో వస్తున్న పాన్ ఇండియా మూవీ దేవర. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా ఈ నెల 27న అంటే సరిగ్గా మరో పది రోజుల్లో థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీపై ఆడియెన్స్ లో భారీ అంచనాలున్నాయి. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ భారీ ఎత్తున్న ప్లాన్ చేస్తున్నారు. ఈవెంట్‌కు టాలీవుడ్ నుంచి సూపర్ స్టార్ మహేశ్ బాబు అతిథిగా రానున్నట్లు సమాచారం.గతంలో భరత్ అనే నేను ఈవెంట్‌కు ఎన్టీఆర్ అతిథిగా వచ్చి సందడి చేశాడు. దీంతో అప్పటి నుంచి మహేశ్ – తారక్‌ల మధ్య సాన్నిహిత్యం ఏర్పడింది. మహేశ్ రాకపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే కనుక నిజమైతే అటు తారక్ ఫ్యాన్స్, ఇటు మహేశ్ ఫ్యాన్స్ ఈవెంట్‌లో రచ్చ రచ్చ చేయడం ఖాయం



# లాభాల బాటలో మత్తు వదలరా–2

ఇటీవల విడుదలైన 'మత్తు వదలరా 2' సినిమా ఫస్ట్ వీకెండ్‌లోనే లాభాల్లోకి అడుగుపెట్టింది. చిన్న సినిమాగా విడుదలై పెద్ద కలెక్షన్లు రాబట్టుతోంది. హిట్ టాక్‌తో దూసుకెళ్తోన్న ఈ క్రైమ్ కామెడీ చిత్రానికి మంచి వసూళ్లు వస్తున్నాయి. రోజు రోజుకు ఈ సినిమా వసూళ్లను పెంచుకుంటూ పోతోంది. హిట్ టాక్‌తో పాటు వీకెండ్ కూడా కలిసి రావడంతో మంచి కలెక్షన్స్ నమోదు అవుతున్నాయి. తొలి రోజే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ.5 కోట్లతో మంచి ఓపెనింగ్స్ అందుకున్న ఈ మూవీ మూడు రోజులు పూర్తయ్యేసరికి మరిన్ని కలెక్షన్స్‌ను అందుకుంది. మూడు రోజుల్లో ఈ క్రైమ్ కామెడీ చిత్రానికి వరల్డ్ వైడ్‌గా రూ.16.2 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు మూవీ టీమ్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది.

కాగా, ఈ మత్తు వదలరా 2 చిత్రానికి ప్రపంచ వ్యాప్తంగా రూ.8 కోట్ల వరకు ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది. ఈ లెక్కన ఆదివారం నాటికి నమోదైన వసూళ్లతో ఈ సీక్వెల్ బ్రేక్ టార్గెట్‌ను రీచ్ అయినట్లు ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఇక సోమవారం నుంచి వచ్చే వసూళ్లన్నీ లాభాలేనని చెబుతున్నాయి. మత్తు వదలరా 2 చిత్రంలో కీరవాణి తనయుడు శ్రీసింహ కోడూరి, కమెడియన్ సత్య ప్రధాన పాత్రల్లో నటించారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించింది. 2019లో విడుదలై మంచి సక్సెస్ అందుకున్న మూవీ మత్తు వదలరాకు సీక్వెల్‌గా ఈ సినిమా వచ్చింది. దర్శకుడు రితేష్ రానా తెరకెక్కించారు. అయితే ఈ చిత్రంలో ముఖ్యంగా సత్య కామెడీ టైమింగ్ సినిమాకే హైలైట్‌గా నిలిచిందని మూవీ లవర్స్ రివ్యూలు ఇస్తున్నారు. అతడి వన్- లైనర్ పంచ్‌లు, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ అన్నీ బాగున్నాయని అంటున్నారు. ఇంకా చెప్పాలంటే, మొదటి భాగం వరకు హీరో సత్యానే అని కూడా పలువురు చెబుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి సైతం మత్తు వదలరా టీంను అభినందించారు. ఇక మూవీ మొదటి నుంచి బాహుబలి ప్రభాస్ ప్రమోషన్స్ లో బాగా హెల్ప్ చేశాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999